## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, డిసెంబర్ 17 : పేద మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం వలన ఎంతో మేలు జరుగుతుందని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్‌లోని జీహెచ్ఎంసీ మైదానంలో జీనియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డితోపాటు ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్లు సురేశ్, సుబ్బారావు, లక్ష్మి, మేనేజర్ పూర్ణ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ కేఎల్‌రెడ్డినగర్ కాలనీలోని బేతేస్థ హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పాస్టర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. పాస్టర్లు ఏబీ నేజర్, దేవదాస్, జాకబ్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు. *– మల్లాపూర్, డిసెంబర్ 17*

## కాలనీల సమస్యలు త్వరలో పరిష్కారం

మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్ ఆదివారం పర్యటించి తాగునీరు, డ్రైనేజీ సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో సీసీ రోడ్లు వేయాలని కార్పొరేటర్‌కు కాలనీవాసులు విన్నవించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో మధు, వాసుచారి, భీష్మాచారి, అంజి, నాగరాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

*– మల్లాపూర్, డిసెంబర్ 17*



## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, డిసెంబర్ 17 :ఉప్పల్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నృత్య ప్రదర్శనలు చేపట్టారు. వినాయకస్తుతి, శ్లోకములు, వినాయక కృతం, బ్రహ్మాంజలి, ఆనంద నర్తన గణపతిమ్, జతిస్వరం, రామదాసు కీర్తన, తారంగం, అలోకయే శ్రీబాలకృష్ణం, తిల్లాన అంశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ మేరకు కళాకారుల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో హసిని, హంసిని, శ్రీనిత్యాశ్లోక, సహస్ర, కార్తిక, సాన్విక, అక్షద, అమృత, ఇషాని, ప్రణవి, అక్షిత తదితరులు పాల్గొన్నారు.




# వరద ముంపు సమస్య పరిష్కరిస్తాం



సత్తిరెడ్డి కాలనీలో వరద ముంపు సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వెంకటాపురం డివిజన్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, డిసెంబర్ 17: వరద ముంపు సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సత్తిరెడ్డి కాలనీ, సత్య రాఘవేంద్రకాలనీ, బీజేఆర్ నగర్ కాలనీల్లో ఎమ్మెల్యే పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఇప్పటికే బండ చెరువు పరీవాహక ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. వరద నీటిని పైపుల ద్వారా లాలాపేట్ శాంతి నగర్ నాలాలో కలపడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ 5వ వార్డు కార్పొరేటర్ ఏకే మురుగేశ్, కేబుల్ రమేశ్, నవీన్‌యాదవ్, జంగరాజు, వెంకట్, సైదులు, నర్సింగ్, భగవత్‌రెడ్డి, అశోక్, మహేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి..**

బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కలిసి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ గెలవడానికి వెంకటాపురం డివిజన్‌లో కృషి చేసిన కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్‌లను ఎమ్మెల్యే సన్మానించారు. కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

**పేదలు ఆర్థికంగా ఎదగడానికి కృషి..**

పేదలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్‌లో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్‌లతో కలిసి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కల్యాణలక్ష్మి–షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఇండ్లలో ఆడబిడ్డల తల్లిదండ్రులు అప్పులు చేసి పెండ్లిలు చేస్తున్నట్లు గుర్తించిన తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి–షాదీముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, అనిల్‌కిశోర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ మోసిన్, పుదారి రాజేశ్‌కన్న, ప్రభాకర్, శ్రీధర్‌గౌడ్, ప్రేమ్, హరి, వీఎన్ రాజు, సన్‌దీప్, వీణ, రేణుక, రహమత్ పాల్గొన్నారు.

- మల్కాజిగిరి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన మర్రి రాజశేఖర్‌రెడ్డిని కాప్రా సర్కిల్ జీహెచ్ఎంసీ కార్మిక విభాగం అధ్యక్షుడు జి. కుర్మన్న కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి



సమస్యలు పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

చర్లపల్లి, డిసెంబర్ 17 : నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, డెక్కన్‌కాలనీ, డాక్టర్స్ కాలనీ తదితర కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని, లక్ష్మీనగర్, డెక్కన్ కాలనీ, డాక్టర్స్ కాలనీలలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. కాలనీల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు నిధులు కేటాయించి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పిస్తున్నాం

చర్లపల్లి, డిసెంబర్ 17 : రాజ్యాంగంలోని హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తాడూరి గగన్‌కుమార్, రహీంలు పేర్కొన్నారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 81వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. ఆర్టికల్ 330 ప్రకారం షెడ్యూల్ కులాలు, తెగలకు లోక్‌సభలో రిజర్వేషన్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అన్ని వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ కృషి చేశారని, విశ్వవిజ్ఞాని భారతరత్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరూ చదువాలనే ఉద్దేశంతో రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నర్సింహ చారి, నరేందర్‌రావు, రవినాయక్, నగేశ్, జాషువా రాములు, ప్రభు పాల్గొన్నారు.



జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు

## గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్

మల్కాజిగిరి, డిసెంబర్ 17: గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ చిరస్మరణీయుడని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్‌లోని స్కూల్‌లో అల్ఫోర్స్ మాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో గణిత శాస్త్రానికి ప్రాధాన్యత ఉందని, గణితంలో రాణించడానికి విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.

## 23న సింగరేణి డే వేడుకలు

మన్సూరాబాద్, డిసెంబర్ 17: నాగోల్ డివిజన్ పరిధి లలితానగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. డిసెంబర్ 23న నిర్వహించనున్న సింగరేణి డే వేడుకలు, నూతన కమిటీ నియామకం, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, సీనియర్ సిటిజన్లకు భీష్మ అవార్డుతో సత్కారం తదితర కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణు మాధవ్, సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 23న లలితానగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గీస కనకయ్య, టి.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల జన్మదినోత్సవం

మల్లాపూర్/చర్లపల్లి, డిసెంబర్ 17 : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం కాప్రాలో వైఎస్ఆర్‌టీపీ నాయకుడు సర్వేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వైఎస్ఆర్‌టీపీ నాయకులు అయ్యప్ప, కృష్ణమూర్తి, వెంకటేశ్, శ్రీకాంత్, ప్రవీణ్‌కుమార్, నాగమణి, శేషారత్నం, సింధు, పవన్, తదితరులు పాల్గొన్నారు.